రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఊరు వెళ్లేవారు జాగ్రత్త వహించాలి

**మేడ్చల్, జనవరి 9. ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగకు ఊరెళ్లేవారు విలువైన ఆభరణాలు, డబ్బులను భద్రపర్చుకోవాలని మేడ్చల్ సీఐ నర్సింహరెడ్డి తెలిపారు. పండుగ సందర్భంగా వచ్చే సెలవుల్లో ప్రజలు దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఊరికి వెళ్లే ముందు విలువైన బంగారు, వెండి ఆభరణాలను, డబ్బులను బ్యాంకు లాకర్లల్లోభద్రపర్చుకోవాలని తెలిపాడు. అదే విదంగా ఇంటికి సెక్యూరిటి అలారం, మోషన్ సెన్సార్‌ను ఏర్పాటు చేసుకోవాలని, ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం గల తాళాన్ని అమర్చుకోవడం మంచిదని అన్నారు. ఊరుకి వెళ్లేవారు ముందుగా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరాడు. వాహనాలను ఇంటి ఆవరణ లోపల పార్కు చేయాలని, ఇంటి లోపల, బయల లైట్లు వేసి ఉంచాలని, ఇంటి పక్క వారిని గమనిస్తూ ఉండమని చెప్పాలని సూచించారు. గుడికి వెళ్లే సమయంలో విలువైన బంగారు ఆభరణాలను వేసుకోక పోవడం ఉత్తమమని, మీరు బయటకు వెళ్లే విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయకూడదని తెలిపారు. కాలనీలో ఎవరైన అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే, ఎవరిమీదైన అనుమానం వచ్చినా వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, లేదా 100 నెంబరుకు డయల్ చేయాలని కోరాడు.

## జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్, జనవరి 09, ప్రభాతవార్త:**
జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపడుతున్న పనుల పురోగతి,ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక అవసరాలు తీర్చే దిశగా ఎనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలన్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖల ద్వారా చేపడుతున్న పనులను నివేదిక సమర్పించాలని తెలిపారు. పాలన పరమైన అనుమతులు వచ్చిన పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరంగా చెప్పటాల్సిన పనులు ఏవైనా ఉంటే వాటి ప్రాధాన్యతను బట్టి జాబితాను రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిన అవసరాల నిమిత్తం వినియోగించే దిశగా భూ సేకరణ చేపట్టాలని, అంతర్జాతీయ పాఠశాలలు మంజూరు అవుతున్న నేపథ్యంలో మండల కేంద్రాల్లో 10 ఎకరాల భూసేకరణకు చర్య తీసుకోవాలని రెవె న్యూ అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక రంగాలను నెలకొల్పేందుకు 10 ఎకరాలకు తక్కువ కాకుండా భూముల వివరాలను వారం రోజుల్లోగా రికార్డులతో సహా ప్రతిపాదన రూపొందించాలని అధికారులకు సూచించారు. ధరణిలో గల పెండింగ్‌ల ను త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలని రెవె న్యూ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులకు, రైల్వే పనులకు సంబంధించి తల సేకరణలో జాప్యం వహించకుండా వారం రోజుల్లోగా భూ సేకరణ గావించి నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలోని ప్రతి శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల వివరాలు ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి ఇక్రిశాట్, అగ్రికల్చరల్ యూనివర్సిటీ అధికారుల సలహాలు, సహకారం తీసుకొని అనువైన పంటలు వేసేందుకు అంచనాల రూపొందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల బయట నిర్వహిస్తున్న సంబంధిత గురుకుల పాఠశాలలు, కాలేజీలను వారం రోజుల్లోగా సంబంధిత నియోజకవర్గాలకు పరిధిలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంజూరైన గురుకుల పాఠశాలకు, కాలేజీలకు వారం రోజుల్లోగా భూముల కేటాయింపు జరగాలని కలెక్టర్ తెలిపారు. మన ఊరు-మనబడి కింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల జాబితాలను రూపొందించాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. స్టడీ మెటీరియల్, స్నాక్స్ ఇతరత్ర సదుపాయాలు విద్యార్థులకు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆశా వర్కర్లు, సిబ్బంది ఖాళీల జాబితాను రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రుల భవనాలు, కావలసిన వైద్య పరికరాలపై నివేదిక రూపొందించాలన్నారు. ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్, జనరేటర్, సదుపాయం కోసం ప్రతిపాదన ఇవ్వాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కడ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు, వివిధ శాఖల ఇంజనీర్ విభాగాల అధికారులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**-ఎంపీ రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి ఉద్ఘాటన**
**-వాడీ వేడిగా ఆమనగల్లు మండల సభ**
**- పలు శాఖల అధికారుల తీరుపై సర్పంచ్‌లు పబ్బతి శ్రీను ఎంపిటీసీ దోనాదుల కుమార్ ఆగ్రహం**
**-ముఖ్యమంత్రి దృష్టికి భూనిర్వాసితుల పెండింగ్ బిల్లులు**
**-ఎన్నికలప్పుడే రాజకీయాలకు చోటివ్వాలి, తరువాత రాజకీయాలకతీతంగా సేవ చేయాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి**

**ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే లక్ష్యం నెరవేరుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా ప్రజాకాంక్షను నెరవేరిస్తేనే వారి గుండెల్లో పదికాలాలపాటు పదిలంగా ఉంటామని వారు ఉద్ఘాటించారు. ఆమనగల్లు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ సమావేశపు హాలులో జరిగింది. ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీ రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీటీసీ అనురాధపత్యనాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త, అధికారులు ఎంపీడీఓ ఫారూఖ్‌హుస్సేన్, తహశీల్దార్ లలితతోపాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల మండల అధికారులు హాజరైనారు. సంధర్భంగా అధికారులు వారివారి శాఖల పని తీరును వివరించగా ప్రజాప్రతినిధులు వాటిలోని లోపాలను లేవనెత్తారు. ఈజీఎస్ పథకంలో నర్సరీల పెంపకాలలో గ్రామపంచాయతీలకు బిల్లులు రావడంలేదని చెన్నంపల్లి సర్పంచ్ పబ్బతి శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ఈజీఎస్ ఆడిట్ తీరును ఎండగడుతూ అర్హత లేని వ్యక్తుల చేత ఆడిట్ చేయించి సమస్యలు జఠిలం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య, సానిటైజర్ విభాగం ఉద్యోగులు లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదురౌతున్నాయని, గ్రామపంచాయతీ సిబ్బంది చేత అట్టి పనులను చేయిస్తున్నా అది తాత్కాలికంగానే ఉంటుందని అన్నారు. తీర్మానం చేసి ప్రభుత్వ పాఠశాలలో సిబ్బందిని నియమించేలా కృషి చేయాలని సర్పంచ్ బల్‌రాం కోరారు. మండల మహిళా సమాఖ్యలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, రుణాలు ఇప్పించేందుకు సంఘాల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారని పోలెపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి82 నిర్మాసితులకు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలని, ఎన్నికల తరువాత ప్రజాసేవలోభాగస్వామ్యులు కావాలని ఆయన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సర్పంచుల పదవికాలం ముగియనుండడంతో ప్రజాప్రతినిధిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల గుండెల్లో ఉండాలన్నారు. ఈజీఎస్ పనులు వేగవంతం చేసి గ్రామాలాభివృద్ధికి పాటుపడాలని ఆశాఖాధికారులను ఎంపీ రాములు కోరారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి మండల పరిషత్‌కు విచ్చేసిన శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎంపీటీసీలు, సర్పంచ్‌ల మధ్య మండల పరిషత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం, శ్రీపాతిరజిత శ్రీనివాస్‌రెడ్డి, మంజుల యాదయ్య, లక్ష్మణ్, అంబర్‌సింగ్, పబ్బతి శ్రీను, మల్లమ్మయాదయ్య, సోనశ్రీనునాయక్, నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, కోఆప్షన్ మెంబర్ తదితరులు ఉన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

## సాగు నీరు ఉంటే ఆయిల్ ఫాం సాగు ఎంతో లాభం

**- షాద్‌నగర్ ఉద్యాన శాఖ అధికారిణి ఉషారాణి**



ఆయిల్ ఫాం గురించి రైతులకు వివరిస్తున్న అధికారులు.

**కొందుర్గు, జనవరి 9, (ప్రభాతవార్త) :**
సాగు నీటి సౌకరనయం పుష్కలంగా ఉంటే రైతులు ఆయిల్ ఫాం సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు మంచి లాభాలను పొందవచ్చని షాద్‌నగర్ ఉద్యానవన శాఖ అధికారిణి టి.ఉషారాణి అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఆయిల్ ఫాం మరియు ఉద్యాన వన పంటల సాగు అనే అంశంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయిల్ ఫాం సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు. షాద్‌నగర్ డివిజన్‌లో ఈ సంవత్సరం 1500 ఎకరాలల్లో సాగు చేయించాలని ప్రభుత్వం సూచించిందని ఆమె వివరించారు. ఆసక్తి గల రైతులు తగు పేర్లను ఇస్తే వారి వద్దకు ఫిల్డ్ ఆఫీసర్ వచ్చి సాగుకు సంబంధించిన సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు వివరిసానతరని ఆమె చెప్పారు. ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు నిర్వహణ కోసం సంవత్సరానికి 4200 చొప్పున 4 సంవత్సరాల పాటు ఇస్తుందని ఆమె వివరించారు. అలాగే సబ్సిడీపై మొక్కలు పంపిణీ చేస్తామని, డ్రిప్ ఇస్తామని తెలిపారు. రైతులందరూ ఆలోచించి ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ సదస్సులో మండల వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీశైలం, వాసవి, లక్ష్మీకాంత్, ఉమ్మడి మండలాల ఫీల్డ్ ఆఫీసర్లు మల్లారెడ్డిలతో పాటు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి టికెట్ స్థానికులకే ఇవ్వాలి

**-ఏళ్ల తరబడిగా పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి**
**-ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసిన జిల్లా,నియోజకవర్గాల నాయకులు**



.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి,పాల్గొన్న మేడ్చల్ జిల్లా గ్రామీణ,పట్టణ అధ్యక్షులు, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు, పార్టీ నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 9, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి ఎంపి స్థానానికి బిజెపి టికెట్ స్థానికులకే ఇవ్వాలని, ఏళ్ల తరబడిగా బిజెపి బలోపేతం కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని బిజెపి నాయకులుగ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అందరి అభిప్రాయం స్థానికులకు, పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకుని మల్కాజ్‌గిరి బిజెపి టికెట్ కేటాయించాలని, పార్టీ నాయకుల, కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను తీసుకుని పార్టీ టికెట్ ఖరారు చేయాలని కేంద్ర, రాష్ట్ర బిజెపి అధిష్టానాలను కోరటం జరుగుతుందని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రామీణ బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి, జిల్లా అర్బన్ అధ్యక్షులు పి.హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డిలు పేర్కొన్నారు. ..మంగళవారం మేడ్చల్ జిల్లాలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే,రాష్ట్రంలోనే మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం అతిపెద్దదని, సుమారు 38లక్షల వరకు ఓటర్లు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపిగా పోటీ చేయటానికి బిజెపి నుంచి స్థానికులకు, పార్టీ కోసం ఏళ్లతరబడిగా ఉంటూ కష్టపడి పనిచేసిన వారికి స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని టికెట్ కేటాయించాలని కోరటం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటు శాతం పెరగటానికి పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి ఎంపి కోసం బిజెపి టికెట్ ఇవ్వాలని కోరారు. బిజెపిలో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులలో గుర్తించి అందరి అభిప్రాయాలు సేకరించి పార్టీ టికెట్ ఇవ్వాలని కోరారు. మల్కాజ్‌గిరి ఎంపిగా పోటీ చేయటానికి చాలా మంది స్థానికేతరులు బిజెపి నుంచి పోటీ చేయటానికి పేర్లు వినిపిస్తున్నట్లు, పార్టీ అధిష్టానం ఆలోచించి మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్‌బి నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన వారిలో ఏ ఒక్క బిజెపి నాయకునికి బిజెపి టికెట్ ఇచ్చిన పని చేసి గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్ర బిజెపి అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ల దృష్టికి కేంద్రం పార్టీ అధిష్టానానికి తీసుకవెళ్లటానికి కూడ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన స్థానిక నాయకులకు పార్టీ టికెట్ ఇవ్వాలని కోరటం కూడ జరిగిందని, మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నందున సమస్యల పరిష్కారం కోసం, పార్టీ బలోపేతం కోసం పనిచేసిన నాయకులు ఎంపి పరిధిలో ఉన్నారని వారు అన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని, పార్టీ మరింత బలోపేతం అయిందని, గత ఎన్నికల్లో బిజెపి ఓటు శాతం కూడ పెరిగిందన్నారు. స్థానికులకు ఎంపి నియోజకవర్గం పట్ల సమస్యల పట్ల అవగాహణతో ఉంటారని, స్థానికత, పార్టీ పటిష్టతకు పనిచేసిన వారిని పరిగణలోకి తీసుకుని పనిచేయాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపి స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంటుందని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రామీణ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, జిల్లా పట్టణ అధ్యక్షులు పి.హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డిలు స్పష్టం చేశారు. స్థానికులకు టికెట్ ఇస్తే బిజెపి నాయకులుగ కలిసి కట్టుగా ఉండి పనిచేస్తామని మంచి మెజార్టీతో గెలుపించుకోవటం జరుగుతుందని వారు అన్నారు. ప్రజా సమస్యలపై బిజెపి పోరాడుతుందని, ఉద్యమంలోనూ, సమస్యల పరిష్కారంలోనూ ముందు ఉండి బిజెపి నాయకులుగ పనిచేస్తూ ప్రజల్లో ఉంటున్నామని వారు పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర బిజెపి అధిష్టానం స్థానిక బిజెపి నాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఎంపి టికెట్ ఖరారు చేయాలని కోరటం జరుగుతుందని వారు అన్నారు.

ఈ సమావేశంలో వారితో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి సంపత్, జిల్లా పార్టీ కార్యదర్శి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి అక్రమాలపై చర్యలకు సిద్ధం

**- ఐదుగురితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**
**- చైర్మన్‌గా వ్యవహరించనున్న సిసిఎల్‌ఏ**
**- అవినీతి అధికారుల గుండెల్లో పరుగులు**
**- గత ప్రభుత్వ పెద్దల అవినీతి బయటపడేనా?**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరబాద్, జనవరి 9, ప్రభాతవార్త:**
గత ప్రభుత్వ హాయాంలో జరిగిన దరణి అక్రమార్కుపై చర్యలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైయింది. అందుకు ఐదురురితో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీకి సిసిఎల్ఎ కన్వీనర్‌గా వ్యవహరించనుంది. ఈ కమిటీలో రంగారెడ్డి జిల్లాకు ప్రధాన్యత దక్కింది. ఐదుగురు సభ్యులు రంగారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.కోదండ రెడ్డి ఒకరు.గత ప్రభుత్వంలో ధరణీ పోర్టల్ తో అక్రమార్కులు రెచ్చిపోయారు. రైతులు ఇబ్బందులకు గురయ్యారు. తాము అధికారంలోకి వస్తే ధరణీ పోర్టల్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఐదురురితో కమిటీని నియమించింది. ఈ కమిటీ నివేదిక మేరకు ధరణి పోర్టల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమూల మార్పులు తేవడానికి సిద్దమయ్యింది. ఈ కమిటీలో కొంత మంది ఐఎఎస్ అధికారులు, విశ్రాంత ఐఎఎస్ రేమండ్ పీటర్‌ని నియమించడంతో ధరణీ పోర్టల్‌లో త్వరలో కొత్త ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేస్తె రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ శాఖలో కలెక్టర్ స్థాయి నుంచి, ఆర్డిఓలు, ఎంఆర్వోల అక్రమాలు బహిర్గతమయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జోరందుకుంది. గత నాలుగైదు సంవత్సరాల్లో రాష్ట్ర రాజదాని శివారు ప్రాంతమైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.వేలాది కోట్ల విలువైన భూముల రికారుడులు తారుమారు చేసారనే విమర్శలున్నాయి. వేలాది ఎకరాల ప్రభుత్వ, సీలింగ్, గైరాన్ భూములుకూడ ధరణిలో పట్టా భూములుగా మారాయి. ఈ రికార్డుల తారుమారులో గతంలో పని చేసిన జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ శాఖలో ముఖ్యభూమిక పోశించారన్న విమర్శలున్నాయి. జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనాగర్, షాద్‌నగర్, చేవెళ్ళ, ఆమన్‌గల్ డివిజన్ల పరిధిలోని వేలాది ఎకరాలు సీలింగ్,లావుణి భూములు ధరణి పోర్టల్ ప్రవేశపెట్టిన తరువాత పట్టా భూములుగా మారాయి. ఈ సీలింగ్,లావుణి పట్టా భూములను ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ధరణి పోర్టల్‌లో పట్టా భూములుగా మూర్చడంలో కొంత మంది కలెక్టర్లు, ఆర్డిఓలు, తహసీల్దార్లు భారీ ఎత్తున అక్రమాలకు పాల్పనట్లు విమర్శలు వచ్చాయి.గత ప్రభుత్వ పెద్దల అండదండలు అవినీతి అధికారులకు ఉండటమే కారనమన్నా విమర్శలున్నాయి.ఈ తరుణంలో ధరణి పోర్టల్‌ను దర్ధు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆమేరకు కమిటీనని ఏర్పాటు చేసింది. గతంలో జరిగిన అవినీతి, భూ అక్రమాలపై జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరిపించి అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారుపై చర్యలు తీసుకొవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది.

## ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది : ప్రజాప్రతినిధులు



వైజ్ఞానిక ప్రదర్శను తిలకిస్తున్న జిల్లా పరిషత్ చైర్మెన్ అనితా రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎంపిపి కృపేష్ తదితరులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 9, ప్రభాతవార్త:**
సామజంలో ఉపాద్యాయుల కృషి ఎనలేనిదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గురుకుల విద్యాపీటర్ పాఠశాలలో రాష్ట్ర విద్యాశిక్షణ, పరిశోధన సంస్థ సహకారంతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, ఎమ్మెల్సి ఏవిఎన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ హజరైజ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థలు ఏర్పాటు చేసిన ప్రాజక్టులను సందర్శించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి మాట్లాడుతూ... విద్యా వ్యవస్థను బాగుపరచడంలో ప్రజాప్రతినిధులు సాహకరిస్తే, ఉపాధ్యాయులు సృజనను కల్పిస్తే విద్యార్థుల మేదస్సు వికసిస్తుందని అన్నారు. ఎమ్మెల్సి ఎవియన్ రెడ్డి మాట్లాడుతూ...తనకు ప్రభుత్వం నుండి వచ్చిన సిడిఎఫ్ నిధులన్ని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. నేటి ఆధునిక సాంకేతికత ఒక్క రోజులో పుట్టలేదని, ఎన్నో వేల సంవత్సరాల నిరంతర ఆలోచన, తపన నివార్వమ కృషితో సాధ్యవమియ్యందని ఇటువంటి లక్షణాలు విద్యార్థులు అలవర్చుకోవాలని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడతూ.. సమాజవికాసానికి విద్యే మూలమని అన్నారు. రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా విద్యావంతులతో మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని కొయాడారు. తల్లిదండ్రుల యొక్క కళలను నెరవేర్సాల్సిన భాద్యత విద్యార్థులపై ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నతాధికారులను ఆదర్శంగా తీసుకొవాలని విద్యార్థులకు సూచించారు.గత ప్రభుత్వం అమలు చేసిన 317జిఒతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నవిషయం తన దృష్టికి వచ్చిందని ఈ జిఓను రద్దు చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి సమస్యను పరిష్కరించేందకు ఉపాద్యాయులకు హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఇలాంటి వైజ్ఞానిక సదుస్సులు ఎంతగానో ఉపయోగ పడతాయని, విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాన్ని వెలిని తీసేందుకు ఇదొక వేదికగా ఉంటుందని..అధికారులు ఇలాంటి కార్యక్రమాలను తరచూ చేయాలని సూచించారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యంపై ఎక్కువ దృష్టి సారించిందని గుర్తు చేసారు. జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. .సైన్స్ అంటేనే తెలుసుకొవడమని, ఒక చిన్న ప్రశ్న నుండి ఎంతో మేదోమదనం జరిగే కొత్త ఆలోచనలు,ఆవిష్కరణలు రూపొందుకుం టాయన్నారు. విద్యర్థులు చిన్నపటి నుండే విశ్లేషణా త్మకంగా ఆలోచనలు అలవాటు చేసుకొవాలని సూ చించారు. విద్యార్థులు తెలుసుకొవడానికి ప్రయత్నం చే యాలని వాటన్నిటిని ఉపాధ్యాయుల ద్వార తెలుకోవా లని లేనియడల ఎం ఈఓకు ఫిర్యాదు చేయాలని వాటిని ఎంఈఓ దగ్గర ఉండి విద్యార్థులకు వివరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి మహిపాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, డిఈఓ సుశీందర్ రావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ రావు, డిసిఇబి సెక్రటరీ రాం చెంద్రారెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, గురుకుల విద్యాపీఠ్ ప్రెన్సిపల్ శ్రీనివాస్,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## కొత్తూర్ పురపాలక కేంద్రంలో వికసిత్ భారత్ కార్యక్రమం



నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేనేజర్

**కొత్తూర్, జనవరి 9, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కొత్తూర్ పురపాలిక కేంద్రంలో భారత్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవీబీ) మేనేజర్ జలేజా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రాబోయే 2047 సంవత్సరం వరకు మన భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయడంలో లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఈ వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరు ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని అభివృద్ధి చెందిన భారత్ దిశగా ప్రయాణించాలన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మున్సిపాలిటీ ప్రాంత బీజేపీ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ అమ్డాపూర్ నర్సింహగౌడ్, వ్యవసాయ శాఖ గోపాల్, ఏఈవో దీపిక, వైద్య,ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్, సురేందర్, కోస్గి మల్లేష్, ప్రభా కర్‌చారి, తిమ్మాపూర్ శ్రీకాంత్, సందీప్‌సింగ్, కర్రోళల ఆదిత్యా, బీజేపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## హూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**షాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** నేడు హూప్ ఫౌండేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో షాబాద్ జడ్పీ బాలుర పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని హూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్‌కుమార్ తెలిపారు. ఉదయం 11గంటలకు ముగ్గుల పోటిలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు పాల్గొనాలని, మొదటి ముగ్గురు విజేతలకు నగదు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు.

## వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



ఇడబ్ల్యుఎస్‌కాలనీలో సిసి రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయిస్తున్న మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త:** వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డు ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మంగళవారం ఆయన సిసి రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయించారు. గతంలో సిమెంట్‌రోడ్డుపై తవ్వకాలు చేసి నీటి పైపులైన్లు, డ్రైనేజీ పైపులు వేయడంతో పలు రోడ్లు గుంతలతో అధ్వాన్నంగా మారాయని తెలిపారు. కాలనీల్లో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సన్నీ, కాలనీ నాయకులు దంతాల వెంకటయ్య, నజీర్, విరేష్‌గుప్త, సుబ్బారావు, లక్ష్మయ్య, నర్రా పోచయ్య, సిరాజ్, ప్రశాంత్‌గౌడ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పళ్లు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి

**ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో రోగులకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు చెందిన ప్రేమహస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక డైరక్టర్ రెవరెండ్ డాక్టర్ దార్ల విజయ్ ఆధ్వర్యంలో రోగులకు, వైద్యులు, సిబ్బందికి పండ్లు, బ్రెడ్ అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవిల చేతుల మీదుగా పండ్ల వితరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్, ఆసుపత్రి సలహా సంఘం సభ్యురాలు అబ్బగోని మీనా తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణపై ప్రజలకు అవగాహన



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఆటో ద్వారా ప్రచారాన్ని ప్రారంభిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు

**ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఇళ్లకు తాళం వేసి ఉన్న చోట్ల దొంగతనాల నివారణకు ఘట్‌కేసర్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఆటోకు చోరీల నివారణకు సంబంధించిన విషయాలను ఫ్లెక్సీపై రాసి ప్రచారాన్ని ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. సంక్రాంతి పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే వారు ఇళ్ల జాగ్రత్తపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కాలనీల్లో ఆటో ద్వారా చోరీల నివారణపై ప్రజలకు సూచనలు చేస్తూ ప్రచారాన్ని చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐలు శేఖర్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**తాండూరు, జనవరి 9, ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతని ముఖం, ప్రైవేట్ భాగాలపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటన తాండూరు పట్టణంలోని చించోళి రోడ్డు మార్గంలో మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని చించోళి రోడ్డు మార్గంలోని హెచ్‌పి పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న రవి టెంట్ హౌస్ సమీపంలో మంగళవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెంది పడిఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి ముఖం, ప్రైవేట్ భాగాలపై కాళ్లతో తన్ని హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. అయితే, మృతుడు ధారూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన వీరారెడ్డిగా గుర్తించారు. మృతుని తండ్రి నర్సింహారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్‌ఐ రావూఫ్ వెల్లడించారు.

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రతి మహిళ అర్థికంగా ఎదగాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన నేషనల్ అకాడమీ అఫ్ కన్‌స్ట్రక్షన్ అధ్వర్యంలో 90 రోజులు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి మాట్లాడారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సహకారంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలో 10 కోట్లతో న్యాక్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చునని తెలిపారు. రెండో శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. లేబర్ కార్డు ఉన్న వరు విధిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేబర్ కార్డులేని మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఏడీ రాములు, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, ఎపిఎం మహిపాల్, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించాలి...**

అరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు ప్రభుత్వం అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం అవరణలో డాటా ఎంట్రీని అమె పరిశీలించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు.



నాగసముద్రాల మోడల్‌స్కూల్ వద్ద బస్‌లో వచ్చిన విద్యార్థులు

## మంత్రి రాకతో 'విద్య'కు బస్ వచ్చింది

**హుస్నాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం నాగసముద్రాల గ్రామంలోని మోడల్‌స్కూల్ పాఠశాలలో విద్యనభ్యసించే చిన్నారులకు తమ విద్య సాగించేందుకు ఇన్నాళ్ళు అష్టకష్టాలు పడాల్సివచ్చింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ పాఠశాలకు బస్ సౌకర్యం కల్పించడంతో విద్యార్థులు ఆనందరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు స్పందిస్తూ తమ ఉజ్వల భవిష్యతునబంగారుబాట వేసేలా మంత్రి చొరవచూపారని పొన్నం ప్రభాకర్‌తో పాటు హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**హుస్నాబాద్ బస్‌డిపోకు రెండు నూతన ఎక్స్‌ప్రెస్‌లు..ప్రారంభించనున్న మంత్రి**

హుస్నాబాద్ బస్‌డిపోకు రెండు నూతన ఎక్స్‌ప్రెస్ బస్‌లు మంజూరై నట్లు డిపో మేనేజరు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మంజూరైన బస్సులను బుధవారం రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సాయంత్రం 4గంటలకు ప్రారంభిస్తారన్నారు.

## చదువుల తల్లి ఫాతిమాషేక్

**హుస్నాబాద్, జనవరి 9,ప్రభాతవార్త :** చదువుల తల్లి ఫాతిమాషేక్ అని విద్యావంతుల వేదిక అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి అన్నారు.మంగళవారం భాతరదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ 193వ జయంతిని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రి బాయిపూలే, ఫాతిమాషేక్‌లు ఒకేవిద్యాసంస్థలో ఉపాధ్యాయ శిక్షణ పొందారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ప్రారంభించిన బాలికల పాఠశాల ఫాతిమా ఇంట్లోనే ఉండేదని అప్పట్లో పాఠశాలకు ఎవరూ ఇల్లు ఇవ్వకపోతే ఫాతిమా అన్న ఉస్మాన్‌షేక్ తన ఇంట్లోనే ఒక రూం ఇచ్చి పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఇదేపాఠశాలలో సావిత్రి బాయిపూలే, ఫాతిమాషేక్‌లు పిల్లలకు చదువు అందించారన్నారు. ఫాతిమాషేక్ చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ హస్సన్, షబ్బీర్, అహ్మద్ రసూల్, హరీఫ్, యాకుబ్, చాంద్‌పాషా, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, రవి, పోలోజు రవిందర్, బాలయ్య, రాజయ్య, పాండు, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకరత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన శ్రీరంగం రామాచారి

**కోహెడ, జనవరి 9, ప్రభాతవార్త :** అర్చకరత్న నేషనల్ అవార్డుకు కోహెడ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి శ్రీసీతారామాంజనేయ ఆలయం అర్చకులు శ్రీరంగం రామాచారి ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డు నేషనల్ కమిటీ చైర్మన్ బిఎస్ఎ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ బహుజన జాతీయ కార్యాలయం హైదారాబాద్‌లో అవార్డుపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డుగ్రహీత రామాచారి మాట్లాడుతూ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో 38 సంవత్సరాలుగా అర్చకత్వంచేస్తూ ప్రజల భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతూ శ్రీరాముని సేవే పరమావధిగా భావిస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గతంలో 20 సంవత్సరాలు ప్రైవేటు పాఠశాల నెలకొల్పి విద్యార్థులకు విద్యను అందించారు. గోదావరి పురస్కరాల సయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రం పొందినారు. అ అవార్డు రామచంద్రపురం గ్రామ ప్రజలకు రామ భక్తులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.




అర్చకరత్న నేషనల్ అవార్డును అందుకుంటున్న దృశ్యం



ఎర్దనూర్‌లో అక్రమంగా కేటాయించిన భూములను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

## ఎర్దనూరులో అక్రమంగా కేటాయించిన భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**కంది, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్దనూర్ గ్రామంలో రైతులకు చెందిన భూములను మైనింగ్ కంపెనీలకు కేటాయించారని గ్రామ రైతులు ఆర్‌డిఓ దృష్టికి తేగా ఆర్‌డిఓ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్‌ఐ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ మజీర్, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిగరింగ్ కమిటి సభ్యులు పంబల్ల దుర్గా ప్రసాద్, గ్రామస్థులు మల్లేశం, టి నగేష్ చారి, యాదయ్య, వీరనన, లక్ష్మి, పి నీలమ్మ, రాజమ్మ తదితరులు సదరు భూములను పరిశీలించారు. లావణ్ భూముల్లో మైనింగ్ పనులు నిలిపివేయాలని ఆర్‌ఐ కర్మాగారం బాధ్యులు సూచించారు. ధ్వంసం చేసిన కుంటలను వెంటనే పునరుద్ధరించాలని ఏఈఈ ఎస్ఆర్ శ్రీనధి మైనింగ్ కంపెనీలకు ఆదేశించారు.

## ఉత్సాహంగా ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాలు



మాట్లాడుతున్న డిఎం వెంకటసూర్యనారాయణ

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** టిఎస్ ఆర్టీసి ఆధ్వరనయంలో మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్ డిపో ఆవరణలో వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ రీజనల్ మేనేజర్ జోత్స్న, డిపో మేనేజర్ వెంకట సూర్యనారాయణలు హాజరై ఉద్యోగులతో కలిసి వన భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ జోత్స్న, డిపో మేనేజర్ వెంకట సూర్యనారాయణలు మాట్లాడుతూ ఆర్టీసిలో పని చేసే కండక్టర్, డ్రైవర్లు, ఇతర ఉత్యోగులకు యాజమాన్యం ఆదేశం మేరకు ప్రతి సంవత్సరం వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఆర్టీసి ఉద్యోగులు, సిబ్బంది మానసికంగా ఉత్సాహపరిచేందుకు వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల మానసిక ఆత్మస్త్రాన్ని పెంచేందుకు క్రీడలు, వన భోజనాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నార.

## ఎంజెఎఫ్ జిల్లా కార్యవర్గం నియామకం

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:** ఎంజెఎఫ్ జిల్లా కార్యవర్గాన్ని సిద్దిపేటలో మంగళవారం ఎంజెఎఫ్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ డి.అశోక్ ఆధ్వర్యంలో నియమించారు. ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా గుర్జకుంట రామస్వామి, ప్రధానకార్యదర్శిగా కనకయ్య, ఉపాధ్యక్షులుగా రాజు, శివదాసు, కోశాధికారిగా మస్కూరి స్వామి, సహాయకార్యదర్శులుగా మస్కూరి జహంగీర్ రాజులను నియమించారు. ఈ సందర్భంగా ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సారథ్యంలో ఎంజెఎఫ్ పనిచేస్తుందన్నారు.ఎంజెఎఫ్ జిల్లా నూతన అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందులకు ఎంజెఎఫ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంజెఎఫ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్నన దృశ్యం

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

**సిద్దిపేట రూరల్, జనవరి 9, ప్రభాతవార్త :** సమాజంలో శాస్త్ర ప్రచారము, శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించడం కోసం జన విజ్ఞాన వేదిక నిర్విరామ కృషి చేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు గోడ పత్రికను అయన అవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష సహకారంతో ప్రతి యేటా నిర్వహించే చెకుముకి ప్రతిభా పరీక్షను ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని అయన కోరారు. పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు చెకుముకి సైన్స్ సంబరాలు 2023-24 నాలుగు స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.నర్సింహులు తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ములుగు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఈనెల 19న మండల స్థాయి టెస్ట్ 27న జిల్లా స్థాయి ఫిబ్రవరి 3న నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఎంపికైన విద్యార్థులను ఫిబ్రవరి 9,10,11వ తేదీలలో హైదారాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అఫీసర్ రామస్వామి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం, జన విజ్ఞాన వేదిక జిల్లా సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.




చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను అవిష్కరిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

## ఆటో డ్రైవర్ చేతిలో నిలువు దోపిడీకి గురైన వృద్ధురాలు

**- పుస్తెల తాడు, రూ.5వేల నగదు, సెల్‌ఫోన్ అపహరణ**

**ఇబ్రహీంపట్నం, జనవరి 9, ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్ చేతిలో వృద్ధ మహిళ నిలువు దోపిడికి గురైన ఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిల చోటు చేసుకుంది. వృద్ధురాలు కొవ్వూరు లక్ష్మిగా గుర్తించిన పోలీసులు.వృద్ధురాలు మెడలో నుంచి రెండు తులాల పుస్తెల తాడు, రూ.5వేల నగదు, సెల్‌ఫోన్‌ను ఆటో డ్రైవర్ ఆపహరించి పరారయ్యాడు. మంచాల సిఐ కాశీవిశ్వనాథ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...వృద్ధ మహిళ కొవ్వూరు లక్ష్మి సంగారెడ్డి పేట, లింగంపేట మండలం, సంగారెడ్డి జిల్లాకు చెందిన అమే రెండు నెలల నుండి మీర్‌పేట్‌లోని తన కూతురు ఇంటి వద్ద ఉంటుంది. పెన్ష తెచ్చుకోవడానికి తన సోంత గ్రామానికి వెళ్లి ఎంజిబిఎస్ బస్టాప్‌కు వచ్చింది. అక్కడి నుండి మీర్‌పేట్‌లోని తన కూతురు ఇంటికి పోవడానికి ఆటో డైవర్‌ను అడగ్గ రూ.2వందలకు బేరం కుదుర్చుకున్నాడు. వృద్ధ మహిళ కొవ్వూరు లక్ష్మిని ఆటో ఎక్కించుకొని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకవచ్చి ఆమే మెడలో నుంచి పుస్తెల తాడు, రూ. 5వేల నగదు, సెల్ ఫోన్ అపహరించి పరారయ్యాడు. వృద్ధ మహిళ కొవ్వూరు లక్ష్మి ఆర్టిసి బస్సులో మంచాల మండలం రంగాపూర్‌కు చేరుకొని మంచాల పోలీస్‌కు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధ మహిళ కొవ్వూరు లక్ష్మి మీర్‌పేట్‌లోని తన కూతురి ఇంటికి చేర్చినట్లు చెప్పారు.నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మద్యంకు బానిసై నిప్పంటించుకున్న వ్యక్తి

**-గాయాలతో ఆసుపత్రిలో విషమపరిస్థితి**

**ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త:** తాగిన మైకంలో తం డ్రితో గొడవపడి ఒంటికి నిప్పంటించుకున్న ఓవ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి చెందిన కందుల నరేశ్ (36) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత 6 సంవత్సరాలుగా మద్యానికి బానిసై అప్పుడప్పుడు తాగిన మైకంలో తండ్రితో తరచుగా గొడవ పడుతుండేవాడు. ఈనెల 8న కూలి లేకపోవడంతో సాయంత్రం 7:30 గంటలకు మద్యం మత్తులో తండ్రితో కొట్లాడి వంట చేసుకుందామని వెళ్లి ఆవేశంలో పంప్ స్టౌవ్‌లోని డీజిల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. త ండ్రి లక్ష్మయ్య, స్థానికులు ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా ప్రథమచికిత్స చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తీవ్ర గాయాలన రమేశ్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించగా అతని పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## ప్రభుత్వ పథకాల్లో సహకారం అందిస్తా

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కొండాపూర్, జనవరి 9, ప్రభాతవార్త:** పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1 లక్ష, తులం బంగారాన్ని అందించి ఆసరాగా నిలవాలని, అందుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మంగళవారం కొండాపూర్‌లోని రైతువేదికలో 50మంది లబ్ధిదారులకు డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలాజగ్గారెడ్డితో కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల వివాహానికి రూ.1లక్ష, తులం బంగారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మనోజ్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పద్మావతిపాండురంగం, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, తహసీ ల్దార్ అనిత, ఎంపిడిఓ మధులత, సర్పంచ్‌లు రుక్మోద్దీన్, నర్సింలు, రాములు నాయక్, హేమలత అరవిందరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై ప్రభు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మ్యాకం విఠల్, సొసైటీ చైర్మన్ ఎల్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ చైర్మన్ నర్సింహారావు దేశ్‌పాండే, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, రామారావు దేశ్‌పాండే, నర్సింలు, సునీల్, బిఆర్‌ఎస్ నాయకులు రామ చంద్రయ్య, పాండురంగం, జగదీశ్వర్, రాందాస్,గోవర్ధన్, నగేష్, శేఖర్ పాల్గొన్నారు.

## గురుకులాల్లో విద్యార్థుల మృతిపై విచారణ చేపట్టాలి

**జహీరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంజోల్ గురుకుల కళాశాలలో విద్యార్థిని బేగరి స్వప్న ఆత్మహత్యపై ఉన్నతాధికారులతో విచారణ చేపట్టి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సమతా సైనిక్ దళఖ జిల్లా అధ్యక్షులు కారణం రవికుమార్ డిమాండ్‌చేశారు. మంగళవారం రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాల పరంపర కొనసాగుతున్నా అధికారులు నివారణ చర్యలు చేపట్టకకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. గురుకులాల్లో ఇటీవల 5 మంది విద్యార్థులు (అందోల్, ముత్తంగి, గిర్మాపూర్, సిర్గాపూర్, రంజోల్ గురుకులాల్లో) మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. విద్యార్థుల మరణాలతో తల్లిదండ్రుల్లో గుబులు నెలకొందని, చదువులకు తమ చిన్నారులను దూరం చేసేందుకు యత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులతో విచారణ చేపట్టి విద్యార్థుల మరణాలను ఆపేలా చర్యలు తీసుకోవాలని రవికుమార్ డిమాండ్ చేశారు.

## వడ్డిలో పేదలకు దుప్పట్ల పంపిణీ

**న్యాల్‌కల్, జనవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని వడ్డి గ్రామంలో 20 మంది పేదలకు స్వామి వివేకానంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వివేకనంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్ మాట్లాడుతూ చలికాలం కావడంతో ప్రజలు చలికి వణికిపోతున్నారని, పేదలు దుప్పట్లు,రగ్గులు కొనుక్కొనే స్థితి లేక నిత్యం రాత్రిళ్ల చలితో అవస్థలు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సేవా సమితి సహకారంతో గ్రామానికి చెందిన 20 మంది పేదలకు దుప్పట్లు పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో వివేకనంద సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్, బాధ్యులు ఉమేష్, శ్రీకాంత్, సాయిరాం, సచిన్, రసూల్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు

**చిన్నశంకరంపేట, జనవరి 9, ప్రభాతవార్త:** మండలానికి చెందిన అయ్యప్ప మాలధార భక్తులు మంగళవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. స్థానికంగా ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో గురుస్వామి వెంకట్‌రాంరెడ్డిని ఇరుముడిని కట్టి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాదవి రాజు, గంగా నరేందర్, లక్ష్మారెడ్డి, రంగారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** ప్రజలకు సేవలందిండంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రను మంగళవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్, కోనాయిపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు డ్రోన్ సేవల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ బల్బీర్ సింగ్, ఎంఎల్‌హెచ్‌పి ఉదయ్ కిరణ్, ఎఎన్‌ఎంలు విజయలక్ష్మి, దేవి నాగలక్ష్మి, అశా వర్కర్ ఎం. పద్మ, పి.పద్మ, అంగన్‌వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా నూతన ప్రక్రియ

**శామిర్‌పేట జనవరి9,ప్రభాతవార్త :** యూరోపియన్ యూనియన్‌లో సముద్ర, అంతర్గత జలమార్గాలు,రోడ్డు,రైలు మార్గాల ద్వారా వస్తువుల తరలింపుకు నూతన ప్రక్రియగా కొత్త కస్టమ్స్ ప్రీ-అరైవల్ సెక్యూరిటీ,భద్రతా వ్యవస్థ,దిగు మతి నియంత్రణ వ్యవస్థ-2 జూన్ 3 నాటి నుంచి జారిలోకి రానుంది. భద్రత, సురక్షతతో కూడిన డేటా రిపోర్టింగ్ అవసరాలను అన్ని రవాణా విధానాలకు విస్తరించే కొత్త వ్యవస్థలో ఇది మూడవ దశ లేదా రిలీజ్,వస్తువుల వాయు రవాణా కోసం ఇలాంటి అవసరాలు ఇప్పటికే అమల్లో ఉందని వెల్లడించింది.

## సమస్యల పరిష్కారానికి టిఎస్‌యుటిఎఫ్ పనిచేస్తుంది

**కొండపాక, జనవరి 9, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు సంక్షేమానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టీఎస్ యూటీఎఫ్ చేసున్న కృషి అభినందనీయమని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి అన్నారు. మంగళవారం దుద్దెడ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరెషన్ ఆధ్వర్యం లో జిల్లా క్యాలెండర్ 2024ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయుల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు.

## నిబంధనలను పాటించాలి



ఇంద్రానగర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త):** నర్సరీ నిర్వహానలో ప్రభుత్వ నిబందనలను పాటించాలని టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వార ఏర్పాటు చేస్తున్న నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామానికి 11వేల మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. గ్రామంలో మొక్కలు నాటెందుకు ప్రస్తుతం నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. గ్రామాలలో ప్రస్తుతం మట్టి ప్యాకెట్లు నింపె పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. మట్టి నింపిన తరువాత మొక్కలు పెంచే పనులు జరుగుతాయని ఆయన పెర్కోన్నారు. ప్రభుత్వ నిబంధల ప్రకారం పనులు జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ రాషద్దిన్, ఉన్నారు.

## మీ సేవ సెంటర్ ఏర్పాటు చేయాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న మొయినాబాద్ మండల స్వేరోస్ నెట్‌వర్క్ మండల అధ్యక్షుడు తొంట సందీప్ స్వేరో జిల్లా ఉపాధ్యక్షుడు మంగళారం ప్రవీణ్‌లు

**మొయినాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:** మొయినాబాద్‌లో ఆధార్ మీ సేవ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మొయినాబాద్ మండల స్వేరోస్ నెట్‌వర్క్ మండల అధ్యక్షుడు తొంట సందీప్ స్వేరో, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మంగళారం ప్రవీణ్‌లు చేవేళ్ల ఆర్డీవోను కోరారు. ఈ మేరకు వారు మంగళవారం వినతి పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అప్లై చేసుకోవడానికి ఆధార్ కార్డు వివరాలలోని చిన్న, చిన్న తప్పులు అవరోధంగా మారడంతో ఆధార్ వివరాల సవరణకు మొయినాబాద్‌లో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మొయినాబాద్‌లో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కాగా సామాన్యుల సమస్యల పరిష్కారానికి స్వేరో నాయకులు చూపిస్తున్న చొరవకు మొయినాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డికి వైస్ఎంపిపి సన్మానం



ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానిస్తున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

**ఆమనగల్లు, జనవరి08, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి పదవిబాధ్యతలు స్వీకరించిన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ఘనంగా సన్మానించారు. ఆమనగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ముగిసిన తరువాత వైస్ఎంపీపీ జక్కు కసిరెడ్డిని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రాజకీయాలకు తావులేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని అనంతరెడ్డి కోరారు. ప్రజాకాంక్ష మేరకు మండలాభివృద్ధిని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రేస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన చందన్‌వెల్లి




అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న నాయకులు

**షాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** అయ్యప్ప నామస్మరణతో చందన్‌వెల్లి గ్రామం మార్మోగింది. షాబాద్ మండలంలోని చందన్‌వెల్లి గ్రామంలో మంగళవారం జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, అన్నదాన ప్రభువులు చేవెళ్ల స్వామి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. దైవమార్గంతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పోతుగల్ రవీందర్‌నాయక్, బేగరి యాదయ్య, సుభాష్‌రెడ్డి, దయాకర్, కిషోర్‌నాయక్, గడీల కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, వీరంపల్లి యాదయ్య, కృష్ణ, మహిపాల్‌రెడ్డి, టేకులపల్లి రాఘవేంద్రస్వామి, ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహయనిధి(సిఎంఆర్ఎఫ్) చెక్కును కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి సహకారంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములుగౌడ్,ఉపసర్పంచ్ ఎల్లప్పగౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన హరీష్‌గౌడ్ తల్లిదండ్రులకు 3 లక్షల రూపాయాల ఎల్ఓసీ చెక్కును అందించడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్న నిరుపేదలకు కొండంత అండ అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గోన్నారు.



ఎల్ఓసీ చెక్కును అందిస్తున్న నాయకులు

# పాడుబడిన గదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

## - మంగల్‌పల్లి గ్రామ శివారులో ఘటన
## - సుమారు 10రోజుల క్రితం మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్న పోలీసులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 9, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధి మంగల్‌పల్లి గ్రామ శివారులో వ్యవసాయ పోలంలోని ఓ పాడుబడ్డ గదిలో కుళ్ళిపోయిన మహిళా మృతదేహం లభ్యం కావడం కలకలంరేపింది. మృతదేహం కుళ్ళిపోయి పరిసర ప్రాంతాంలో దుర్వాసన రావడంతో మంగల్‌పల్లి గ్రామస్థులు 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘనస్థలానికి చేరుకొని మృతదేమాన్ని పరిశీలించి 10 నుండి 12 రోజుల క్రితం మరణించినట్లు భావిస్తున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసారు.ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగల్‌పల్లి గ్రామానికి చెందిన గుండ్ల శ్రీశైలం పక్క పోలం కౌలుకు చేసే యాదయ్య పోలంలో రేకుల షెడ్డు ఉంది. శ్రీశైలంకు పనిముట్లు కావాలని యాదయ్యను అడగ్గ రెకుల షెడ్డులో ఉన్నాయని ఇద్దరు కలిసి ఆ షెడ్డు దగ్గరికి పోగానే దుర్వాసర రావడంతో ఆ షడ్డులోని రూము డోరు తెలిచి చూడగ కుళ్ళిన స్థితిలో మహిళ మృతదేహం కనిపించింది. దీంతో అతను వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చెరుకున్నారు. గుర్తు తెలియని మహిళ సుమారు 50 నుండి 55 ఏండ్ల వయస్సు ఉంటుందని గుర్తించారు. ఈ మహిళ సుమారు 10 రోజుల క్రితం మరణించినట్లు భావిస్తున్నారు. మృతదేహం కుడి చెయ్యిపై మూడు నక్షత్రం గుర్తులు, ఎడమ చేతిపై హిందీలో రాసిన పచ్చబోట్లు, మెడలో నల్ల పూసలు, ఎర్ర పూసలు, ఓం గుర్తులు గల లాకేట్‌తో కూడిన పుస్తెల తాడు, కుడి కాలుకి నల్ల దిష్ట తాడు, కాల్లకు, చేతులకు ఎర్ర గోర్ల పేయింట్, చెవులకు కమ్మలు ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని గుర్తించిన వారు ఇబ్రహీంపట్నం పోలీసులను సంప్రతించాలని చెప్పారు.కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఎస్ఐ మారయ్య తెలిపారు.

# పీఆర్‌టీయుటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చేవెళ్ల, జనవరి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూటిఎస్ సంఘం నూతన క్యాలెండర్‌ను ఎంఈవో సయ్యద్ అక్బర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ నిరంతరం పోరాటం చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి,జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహరున్నిసా,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ మల్కాపూర్ ప్రధానోపాధ్యాయులు పురందాస్,మండల అధ్యక్షుడు సత్తయ్యగౌడ్,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంఘం సభ్యులు జనార్ధన్‌రెడ్డి,క్రిష్ణగౌడ్, జయక్రిష్ణ, శివకుమార్, రామచంద్రయ్య, వేణు,శ్రీనివాస్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో

**షాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలో పీఆర్టీయూటీఎస్ మండల క్యాలెండర్, డైరీ-2024 మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. హూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్‌కుమార్, పీఆర్టీయూటీఎస్ అద్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. నర్సింలు పాల్గొని పీఆర్టీయూటీఎస్ మండల క్యాలెండర్, డైరీ-2024 ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జీహెచ్ఎం గోవింద్ లక్ష్మణ , సునీత, రాష్ట్ర బాధ్యులు అంజయ్య, జయరాజ్, రవీందర్, మండల బాధ్యులు ఖాజాపాష, ఆంజనేయులు, రియాజ్, రాము, సునీత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

### జిల్లెడు చౌదరిగూడ మండలంలో

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో మంగళవారం పీఆర్‌టీయు టీఎస్ 2024సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టీఎస్ నాయకులు నర్సింహులు, జగన్, కృష్ణ, సంజీవ్‌రెడ్డి, తులసికృష్ణ, శ్రీనివాస్, శంకర్, వెంకట్‌రావు. పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు,

# సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు

## -కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ద్వంసమైన దళిత బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి విగ్రహాన్ని పరిశీలిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**మాడ్గుల, జనవరి 9, ప్రభాతవార్త:** సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే ఎంతటి వారైన చర్చలు తప్పవని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హెచ్చరించారు. మాడ్గుల మండల పరిధిలోని అరువుపల్లి గ్రామంలో ఈనెల 6న రాత్రి గుర్తు తెలియని దుండగులు ద్వంసం చేసిన దళిత బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలను స్థానికులతో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గొప్ప చరిత్ర కలిగిన మహనీయుల విగ్రహాలు నెలకొల్పడంతో వారు సమాజానికి చేసిన సేవలు భావితరాలకు తెలిసే అవకాశం ఉందన్నారు. దళిత బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి విగ్రహాన్ని ద్వంసం చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని కఠనంగా శిక్షిస్తామన్నారు.తల్లి దండ్రులు తమ పిల్లలు చెడు అలవాట్లకు భానిసలు కాకుండ చూడవలసిన భాధ్యత ఉందన్నారు.కార్యక్రమంలో కల్వకుర్తి తాలుక అభివృద్ధి కమిటీ చైర్మెన్, తెలంగాణ పంచాయితీ రాజ్ చాంబర్ కార్యదర్శి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర బిసి సమఖ్య అధ్యక్షులు దుర్గయ్య గౌడ్, మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహా గౌడ్, గౌని నారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్, జగ్పాల్ రెడ్డి తదితరులున్నారు.

# ఇంటి ముందు పార్కు చేసిన కారులో మంటలు చెలరేగి దగ్ధం



చౌదరిగూడ పంచాయతీ పరిధిలో ఇంటి ముందు పార్కు చేసిన కారులో మంటలు చేలరేగి బూడిద అయిన కారు దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:** ఇంటి ముందు పార్కు చేసియున్న ఈర్టిగా కారులో మంటలు చేలరేగి అగ్నికి దగ్ధమైన సంఘటన పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోచారం ఐటీసీ పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌదరిగూడ పంచాయతీ కాకతీయ నగర్ కాలనీరోడ్డులో నివాసం ఉండే శ్రీనివాస్ రావు తన ఇంటి సమిపంలో ఈర్టిగా కారు ( టీఎస్ 09 ఈఎమ్ 3346 ) రాత్రి ఏడు గంటల సమయంలో పార్కు చేసినట్లు తెలిపారు. దాదాపు అర్ధరాత్రి రెండు గంటల తర్వాత కారు ఇంజిన్‌లో పెద్దగా ఒకేసారి పేలుడు శబ్దం వచ్చి మంటలు చేలరేగినట్లు పోలీసులు తెలిపారు. రాత్రి వేళ అటుగా వెళ్తున్న జోమాటో బాయ్ కారు మంటల్లో కాలిపోవడం చూసి ఇంటి ముందు పెద్దగా అరువగా ఇంటి యాజమానితో ఆటు చుట్టుప్రక్కల వాళ్లు లేచి వాటర్‌పోసి మంటలు ఆర్పేసరికి కారు పూర్తిగా దగ్ధమైనట్లు పోలీసులు తెలిపారు. కారు ఇంజిన్‌లోనే పెద్ద శబ్దంతో పేలి మంటలు అంటుకున్నట్లు తెలిపారు. కారులో మంటలు చేలరేగిన విషయమై అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీసీ పోలీసులు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సామాగ్రీ, పౌష్టికాహారం వితరణ



అంగన్‌వాడీ కేంద్రానికి ఐసీడీఎస్ అధికారుల చేతుల మీదుగా పౌష్టికాహారం, సామాగ్రీ అందజేస్తున్న హెచ్‌బిఎల్ సంస్థ ప్రతినిధులు

**శామీర్‌పేట్, జనవరి 9, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన సామాగ్రి, పరికరాలను అందజేయడం అభినందనీయమని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ క్రిష్ణారెడ్డి అన్నారు. శామీర్‌పేట్ మండలం ఉప్పరిపల్లి, అంతాయపల్లి, హకీంపేట్, సింగాయపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు హెచ్‌బిఎల్ సంస్థ సౌజన్యంతో అవసరమైన సామాగ్రీ, చిన్నారులకు పౌష్టికాహార వితరణ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ అధికారుల చేతుల మీదుగా హెచ్‌బిఎల్ సంస్థ ప్రతినిధులు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఈడీ టివి, పాలు త్రాగే కప్పులు, పిల్లలకు రెండుజతల యూనిఫామ్, పలకలు, ప్రెషర్ కుక్కర్లు, చాపలు ఇతర పరికరాలను అందజేశారు. పౌష్టికాహారం అందించడంలో భాగంగా ప్రతిరోజు పిల్లలకు పాలు, చిక్కి, అరటిపళ్లు అందించడం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ క్రిష్ణారెడ్డి, సిడిపిఒ ఉదయశ్రీ, సూపర్‌వైజర్, పద్మ, కౌన్సిలర్ పాండు, హెచ్‌బిఎల్ ప్రొడక్షన్ మేనేజర్ ఆర్ఎస్. సుధాకర్, సిఎస్ఆర్ అసోసియేటర్ పి.విజయలక్ష్మి, కోఆర్డినేటర్ కృష్ణంరాజు, కల్పన, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివరాలు ఇవ్వడం లేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు

**కొడంగల్ రూరల్, జనవరి 9 (ప్రభాతవార్త):** కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కిషన్‌సింగ్ రేషన్ దుకాణానికి సంబంధించిన వివరాలు ఇవ్వడం లేదని గ్రామస్థులు బందెయ్యగౌడ్, కాశప్ప, రసూల్, కిష్టప్ప, లక్ష్మప్ప, నగేశ్, వెంకటప్ప, రఫీ, వెంకటప్ప, రాములు, బాలప్ప, కాశ్యనాయక్, జీ.కాశప్ప, మౌలన్‌సాబ్ తదితరులు మంగళవారం కొడంగల్ తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కిషన్ సింగ్ ఎన్నో సంవత్సరాలుగా డీలర్‌గా కొనసాగుతున్నాడని, పలుమార్లు రేషన్ సరుకుల గురించి వివరాలు అడిగితే ఇవ్వకపోవడంతో సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రేషన్ దుకాణానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.



తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న అప్పాయిపల్లి గ్రామస్థులు

## ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి : టీయూటీఎఫ్

**బంట్వారం,జనవరి 09 (ప్రభాతవార్త) :** ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు టీయూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.సుదర్శన్, వెంకటేష్‌లు విజ్ఞప్తి చేశారు. మంళవారం ఆయన నివాసంలో కలిసి క్యాలండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తాము ఎన్నో పోరాటాలు చేశామని, అయిన రాష్ట్ర ఏర్పాటు అనంతరం నిరాదరణకు గురయ్యామని వాపోయారు. దశాబ్ద కాలంగా పదోన్నతులు లేక 6 ఏళ్ళుగా బదిలీలు నియామకాలు జరగలేదన్నారు. నూతన ప్రభుత్వం స్పందించి వెంటనే ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రసాద్, బందయ్యా, దీపక్ రాథోడ్, అనిల్, ప్రకాష్, శ్రీనివాస్, శేఖర్, అంజయ్య, గంగాధర్ రావు, శ్రీనివాస్, రాఘవేందర్, ఆరిపుల్ల, నైమత్ ,తదితరులు పాల్గొన్నారు.



టీయూటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరిస్తున్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య

**మాడ్గుల, జనవరి 9, ప్రభాతవార్త:** ఆర్కపల్లి, రవణపల్లి గ్రామాల మీదుగా సాగర్‌హైవేకు అనుసంధానం చేస్తూ వంతెన నిర్మించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి అర్కపల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య వినతీపత్రాన్ని మంగళవారం అందజేశారు. సాగర్ రహదారికి దగ్గరగా రైతుల పోలాలు ఉన్నాయని ఈ వంతెన నిర్మించడంతో రైతులకు దగ్గర అవుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. వర్షాలు వచ్చినప్పుడు వరద నీటి కారణంగా రైతులు ఆర్కపల్లి గ్రామానికి చెరుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాగర్ హైవే నుండి వింజమూరు గేట్, సుద్దపల్లి, ఆశిరెడ్డి పల్లి మీదుగా సుమారు 15 కిలోమీటర్లు అవుతుందని వంతెన నిర్మాణంతో దూరభారం తగ్గుతుందని చెప్పారు.

## నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

**బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దుద్యాల్ మండల కేంద్రంలో ఉన్న నేతాజీ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ యాదవ్ తెలిపారు.నేడు గురువారం ఉదయం 11గంటలకు నూతజీ విద్యానికేతన్ పాఠశాల అవరణలో మండలంలోనివివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గల విద్యార్థులు ముత్యాల ముగ్గుల పోటీలో పాల్గోనేందుకు సరైన సమయంకు హజరుకావాలని అయన కోరారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందించడం జరుగుతుందని అయన తెలిపారు.

## ఇటుకబట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను బడిలో చేర్పించిన ఉపాధ్యాయులు



బడిబయట పిల్లలను గుర్తించిన ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట,బొజ్జన్నగడ్డతాండ పాఠశాల పరిధిలో బడిబయట పిల్లల సర్వేను ఎచ్ఎం వెంకటయ్య,ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వేలో ఇటుక బట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు ఉమా,మాధవ్,బేబీలు బడిబయట ఉన్నట్లు గుర్తించి బొజ్జన్నగడ్డ తాండ పాఠశాలలో ప్రవేశం కల్పించడం జరిగిందని వారు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులకు తమపిల్లలను పాఠశాలకు పంపించాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఈడి టీచర్ వేణుగోపాల్,సిఆర్‌పి సోమ్లనాయక్,తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలలో యూత్ పార్లమెంటు మోడలనయునైటెడ్ సైన్స్ ఫేయిర్ పోటీలు



అంకుశాపూర్‌లోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభమైన యూత్ పార్లమెంటు మోడల్ యునైటెడ్ సైన్స్ ఫెయిర్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని గురుకుల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగే యూత్ పార్లమెంటు మోడల్ యునైటెడ్ నేషన్స్ సైన్స్ పెయిర్ పోటీలు మంగళవారం ప్రారంభమైనట్లు జాయింట్ సెక్రటరీ శారద తెలిపారు. రాష్ట్రంలోని 13 రీజియన్ల నుండి సెలెక్ట్ అయిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన దాదాపు 1686 మంది బాలబాలికలు రాష్ట్ర స్థాయిలో జరిగే యూత్ పార్లమెంటు పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. వ్యాసరచన, పాటల పోటీలు, డ్రామా పోటీలు, నృత్య పోటీలు, క్విజ్ పోటీలు సైన్స్ ఫెయిర్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. మంగళవారం ప్రారంభమైన పోటీల ప్రారంభ కార్యక్రమానికి జాయింట్ సెక్రటరీ శారద, డిప్యూటీ సెక్రటరీ వెంకటలక్ష్మి, రీజనల్ కో ఆర్డినేటర్లు రజిని, నాగ కల్యాణి తదితరులు హాజరయ్యినట్లు తెలిపారు.

## బావిలో యువకుడి మృతదేహం లభ్యం

**ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో ఓయువకుడు బావిలో శవమై తేలిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన ఒర్సు రమేశ్ (25) స్థానిక కర్ణం బావిలో మంగళవారం శవం తేలాడు. స్థానికులు ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందించడటంతో వారు చేరుకొని బావిలోంచి మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందం చేరుకొని బావి పరిసరాల్లో ఆధారాల కోసం గాలించారు. రమేశ్ మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు, బంధువులు బోరున విలపించారు. డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేశ్ గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి సమస్యలతో పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికి నయం కాకపోవడంతో బాధ భరించలేక ఈనెల 6వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కాగా బావిలో శవమై తేలడంతో కడుపునొప్పి భరించలేక బావిలో పడి ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని పోలీసులు బావిస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి ఆత్మహత్య కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే పోటీలు
### -జడ్‌పిటిసి ధారాసింగ్



మాట్లాడుతున్న జడ్‌పిటిసి ధారాసింగ్

**పెద్దేముల్, జనవరి 9, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటిలు నిర్వహిస్తున్నట్లు జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో జడ్‌పిటిసి ధారాసింగ్ మాట్లాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాల, కేజిబివి, మాడల్ స్కూల్ విద్యార్థులు ఈ నెల 29, 30, 31న నిర్వహించే క్రీడా పోటిలలో పాల్గొనాలని అన్నారు. 6,7,8 జూనియర్ విద్యార్థులు 9, 10 సీనియర్ విద్యార్థులకు కబడ్డి, ఖోఖో, వాలిబాల్‌తో పాటు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాల నుంచి క్రీడా పోటిలలో పాల్గొనెందుకు విద్యార్థులను సన్నద్ధం చేసే భాధ్యత పీఈటి, ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. పార్టీల కతీతంగా నిర్వహించే క్రీడా పోటిలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసీలు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులలో దాగియున్న నైపుణ్యం వెలికితీసేందుకు ఈ క్రీడా పోటిలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహీళా అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా ఉపాధ్యాక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, బీసీ సెల్ ఉపాధ్యాక్షులు ఆనందచారీ, పుల్లమొల్ల శ్రీనివాస్‌రెడ్డి, డివై నర్సిములు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎస్‌ఐ కాశీనాథ్



మాట్లాడుతున్న ఎస్‌ఐ కాశీనాథ్

**పెద్దేముల్, జనవరి 9, ప్రభాతవార్త:**
బాల్య వివాహల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పెద్దేముల్ ఎస్‌ఐ కాశీనాథ్ అన్నారు. జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌ఐ కాశీనాథ్ అధ్వర్యంలో సోమవారం రాత్రి పెద్దేముల్ మండలం రెగొండి గ్రామంలో జిల్లా పోలీసు కళాబృందంచే వివిద సామాజిక అంశాలైన ఆన్‌లైన్ మోసాలు, మూఢ నమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా చూడటం, యువకులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండ ఉండేందుకు సూచనలు, వాటి వల్ల సమాజంపై పడే దృష్పరిణామాలు, షీటీం ఉపయోగాలు, ప్రజలకు 100 డయల్ అత్యవసర సందర్భంగా ఉపయోగం తదితర వాటిపై పాటలు నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ కాశీనాథ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కేమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కేమేరాల ద్వారా త్వరితగతిన నేరాలను అరికట్టెందుకు వీలుంటుందని అన్నారు. ఒక్కో సీసీ కెమేరా 100 మంది పోలీసులతో సమానమని, అందుకు ప్రతి గ్రామంలో సీసీ కేమేరాలను తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైదర్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం




సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

**ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:**
కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండల సర్వసభ్య సమావేశంలో వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి సభలో జైపాల్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు గురించి లేవనెత్తారు. నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డిలు సభకు హాజరుకాగా, సమావేశం సంధర్బంగా మండల వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి జైపాల్‌రెడ్డి సేవలను కొనియాడుతూ మారుమూల గ్రామం నుండి ఢిల్లీ స్థాయికి ఎదిగి ఉత్తమ పార్లమెంట్‌గా నిలిచారన్నారు. అలాగే ఢిల్లీ స్థాయిలో కల్వకుర్తి నియోజకవర్గ కీర్తి ప్రతిష్టతలు ఎగురవేసిన ఘనత జైపాల్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఈమేరకు మండల పరిషత్ ప్రాంగణంలో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఎంపీ రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల సమక్షంలో ఎంపీపీ అనితవిజయ్ ఆధ్వర్యంలో సభ్యులందరూ విగ్రహం ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. జైపాల్‌రెడ్డి విగ్రహ ఏర్పాటుకు మండల సభ ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల పలువురులు హర్షం వ్యక్తం చేశారు.

## కమ్మదనం గురుకుల పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

**షాద్‌నగర్, జనవరి 9, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ సమీపంలోని గురుకుల పాఠశాలలో జన్య సైంటిఫిక్ రంగోలి, జీవ సైన్స్ ఫెయిర్‌ను జన్య ఫౌండేషన్ బ్రిస్టల్ ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోధన, అధ్యపన పరికరాల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్న సైన్సు, గణితంలో అంశాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యుల్లత, జన్య కో ఆర్డినేటర్ యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ హేమలత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శిరీష, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినీలు

# మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి టికెట్ కోసం వినతి

### -కేంద్ర మంత్రి,కిషన్‌రెడ్డి ,ఎంపి డాక్టర్ లక్ష్మణ్‌లను కలిసిన బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 9, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయటానికి బిజెపి టికెట్ ఆశిస్తున్నట్లు బిజెపి అధిష్టానం దృష్టికి తీసుకవెళ్లాలని కేంద్ర మంత్రి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డిని రాష్ట్ర బిజెపి మాజీ ఉపాద్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి కలిసి వినతి పత్రం అందజేసి కోరారు. అదే విధంగ బిజెపి జాతీయ బిసి మోర్చ అధ్యక్షులు, ఎంపి డాక్టర్ లక్ష్మణ్‌ను కూడ ఆయన కలిసి మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి టికెట్ ఆశిస్తున్నట్లు పార్టీ కేంద్రం అధిష్టానం దృష్టికి తీసుకవెళ్లాలని కోరారు. మంగళవారం వారిని మర్యాద పూర్వకంగ కలిసి మల్కాజ్‌గిరి ఎంపి పోటీకి బిజెపి టికెట్ ఆశిస్తున్నట్లు ఆయన కోరటం జరిగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో, రాష్ట్ర స్థాయిలో బిజెపి పలు పదవుల్లో పనిచేసినట్లు, సుమారు 40సంవత్సరాలకు పైగా బిజెపిలో ఉంటూ పార్టీ కోసం పనిచేస్తూ పలు సార్లు ఎన్నికల్లో పోటీ చేయటం జరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేసినందున పార్టీ మల్కాజ్‌గిరి ఎంపి స్థానానికి పోటీకి బిజెపి టికెట్ ఇవ్వాలని వారిని కోరటం జరిగిందని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాద్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.



బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డిని కలిసి మల్కాజ్‌గిరి టికెట్ కోసం వినతిపత్రం అందజేసిన దృశ్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన కల్లు గీతా పారిశ్రామిక నాయకులు



.రాష్ట్ర ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సాయిలుగౌడ్, తదితరులు

**శామీర్‌పేట, జనవరి 9, ప్రభాతవార్త**
గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును, ఆ శాఖ కమిషనర్, జాయింట్ కమిషనర్‌లను తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌లు కలిసి వినతిపత్రాలను అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును, ఆబ్కారి శాఖల కమిషనర్, జాయింట్ కమిషనర్‌లను కలిసి వినతిపత్రాలను వారు అందజేశారు. రాష్ట్ర నూతన ప్రభుత్వం గీత వృత్తి, రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఆధునీకరణ, వనపెంపకానికి 10ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించాలని, ఎక్స్‌గ్రేషియా పంపకం, మెడికల్ బోర్డు విధానం రద్దు, ఎజెన్సీ ఏరియాల్లో గీత పనివారల సొసైటీ గీత వృత్తి దారులకు టిఎఫ్‌టి, సొసైటీ లైసన్స్ ఇవ్వటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గీత కార్మికులు సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరటం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌లు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, కమిషనర్, జాయింట్ కమిషనర్‌లు సానుకూలంగ స్పందించారని వారు అన్నారు. వారితో పాటు సెంట్రల్ కోఆర్డినేటర్ బి.నాగభూషనం, పలువురు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను వెంటనే నేరవేర్చాలి

### - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇంచార్జీ నర్సింహరెడ్డి

**కోట్‌పల్లి,జనవరి 9, ప్రభాతవార్త :**
తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చలని అలాగే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వికారాబాద్ నియోజక వర్గ తెలంగాణ ఫోరం ఇంచార్జ్ పి,నర్సింహరెడ్డి అన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ అమరవీరులకి, ఉద్యమకారులకి 250, గజాల ఇంటి స్థలాన్ని ప్రకటించిన మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదములు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న ఉద్యమకారులందరికి వారి ఆర్థిక పరిస్థితిని బట్టి 250 గజాల ఇంటి స్థలం ఇచ్చేలాగ చూడాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కేవలం పోలీసు కేసుల ఆధారంగానే గుర్తిస్తామంటే ఉద్యమం చేసిన అనేక మంది ఉద్యమకారులని విస్మరించిన్నట్లు అవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులని గుర్తించాలని అలాగే సంక్షేమం కోసం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టు ఉద్యమకారులకి జర్నలిస్టుల కాలనీలను ఏర్పాటు చేసి వారికి ఇంటి గృహలను నిర్మించాలని అలాగే ఆరోగ్యకార్డు రూ,10 లక్షలు జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ పునర్నిర్మాణంలో మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఉద్యమకారులందరికి అండగా ఉంటామని అయన పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమఫోరంలా చేవేళ్ళ పార్టమెంట్ ఇంచార్జ్,యాలాల్ మహేశ్వర్‌రెడ్డి, ఉద్యమ ఫోరం రాష్ట్రనాయకులు బానురి ఉపేందర్‌రెడ్డి,ఉద్యమకారుల ఫోరం కార్యదర్శి సత్యనంద్, తదితరులు పాల్గోన్నారు.



వికారాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇంచార్జీగా పి, నర్సింహరెడ్డికి చేవేళ్ళ పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల్ మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బానురి ఉపేందర్ చేతుల మీదిగా నియమక పత్రం అందజేస్తున్న దృశ్యం

**నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇంచార్జీగా నర్సింహరెడ్డి, నియమకం**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్‌గా డా,చీమ శ్రీనివాస్ అదేశాను సారం చేవేళ్ళ పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇంచార్జీగా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన పి, నర్సింహరెడ్డిని నియమించారు.



సీఎం రేవంత్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు మంగళవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
### -పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్



బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి ఆందజేస్తున్న ధారాసింగ్

**పెద్దేముల్, జనవరి 9, ప్రభాతవార్త:**
సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పీసీసీ ప్రధానకార్యదర్శి, జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు.పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ అలీ ఇటివల అనారోగ్యంతో హైద్రాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో భాధిత కుటుంబానికి మంగళవారం రూ. 7 లక్షల ఎల్‌ఓసిని జడ్‌పిటిసి దారాసింగ్ అందజేశారు.ఈ సందర్బంగా ధారాసింగ్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసింది కాంగ్రెస్సేనని గుర్తుచేశారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ తప్పక అమలు చేస్తోందని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చూస్తామని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహీళా అధ్యక్షురాలు శోభారాణి, ఉపాధ్యాక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, మైనార్టీసెల్ కన్వీనర్ యండి .రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా,మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి, మండల బీసీ సెల్ ఉపాధ్యాక్షులు ఆనందచారీ,మైనార్టీ కన్వీనర్ శబ్బీర్, గ్రామ కమిటి అధ్యక్షులు డివై నర్సిములు, మాజీ యంపిటిసి డాక్టర్ రమేష్, మాజీ సర్పంచ్ ఎర్రబాలప్ప, వార్డు సభ్యులు డివై అరవింద్, మల్లేశం,సీనియర్ నాయకులు కోహీర్ రవిశంకర్, ముజీబ్,సాయులు, చందు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర అఖండ క్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



హనుమాన్ పారాయణంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 9, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దచెరువు కొనకట్ట వద్ద ఏర్పాటు చేసిన హరివర అఖండ క్షేత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం విద్యారణ్య భారతి స్వామీజి ఆశిర్వాదం తీసుకున్నారు. పెద్ద చెరువు కొనకట్ట వద్ద ఏర్పాటు చేయబోయే 108 హనుమాన్ విగ్రహానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన నిర్వహకులకు హామీనిచ్చా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తనకు విద్యారణ్య భారతి స్వామీజి పది ఏండ్ల క్రితం చెప్పారని..ఈ క్షేత్రం తెలంగాణ రాష్ట్రంలోనే గోప్ప క్షేత్రం కావాలని అందకు తన సంపూర్ణ మద్ధతు ఇస్తానని అన్నారు. ఆంజనేయ స్వామి ఎక్కడ ఉంటే అక్కడ అంతా శుభం జరుగుతుందని..ఈ ప్రాంత అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని విద్యారణ్య భారతి స్వామీజీ అన్నారు.ఆంజనేయుని ఆర్శంగా యువత ఎదగాలని, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలు సుభీక్షంగా ఉండాలని అందుకు 108 అడుగుల ఆంజనేయుడు స్పూర్తిగా నిలవాలని గత 12 ఎండ్ల క్రితం సంకల్పించినట్లు హరివర అఖండ సమితి వ్యవస్థాపకులు సదావెంకట్ రెడ్డి అన్నారు. మార్చి 24,2024న విగ్రహనిర్మాణానికి విద్యారణ్య భారతి స్వామీజి తేదీని ప్రకటించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, జెడ్పిటిసి మహిపాల్, అఖండ క్షేత్ర సభ్యులు రమేష్, చందు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలిసి పనిచేద్దా..లాభాలు గడిద్దాం
### - డిప్యూటి ఆర్‌ఎం సుచరిత

**ఇబ్రహీంపట్నం, జనవరి 9, ప్రభాతవార్త:** ఆర్టీసిని లాభాల్లో నిలిపేందుకు ఉద్యోగులందరు కృషి చేయాలని ఆర్టిసి డిఎం వెంకటనరసప్ప సూచించారు.మంగళవారం ఇబ్రహీంపట్నం డిపోలో ఉద్యోగులందరు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటి ఆర్‌ఎం సుచరిత హజరై మాట్లాడుతూ..ఉద్యోగులంత కష్టపడి పనిచేసి ఇదే స్పూర్తితో సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమానికి హయత్‌నగర్ డిపో 1,2 మేనేజర్లు విజయ్ కుమార్, శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం డిఎం వెంకటనర్సప్ప, అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, అసిస్టెంట్ మేనేజర్ మెకనికల్ సత్తయ్య,సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటి ఆర్‌ఎం సుచరిత

## ఎమ్మెల్సీ కవితను కలిసిన షాద్‌నగర్ జాగృతి నాయకులు



ఎమ్మెల్సీ కవితకు అంబేద్కర్ చిత్రపటానికి అందజేస్తున్న జాగృతి కార్యకర్తలు

**షాద్‌నగర్, జనవరి 9, (ప్రభాతవార్త) :**
బీఆర్‌ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత మంగళవారం దేవరకద్ర వెళుతూ మార్గ మధ్యంలోని షాద్‌నగర్ బైపాస్‌లోని ఓ హోటల్ నందు ఆగడంతో షాద్‌నగర్ జాగృతి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు అంబేద్కర్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ వారితో కలిసి తేనీరు తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి దేవరకద్ర బయలుదేరి వెళ్లారు. ఎమ్మెల్సీ కవిత వెంట మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వామివివేకానంద జయంతి ఉత్సవాలు



స్వామివివేకానంద జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న మోటివేషనల్ స్పీకర్ జాగిరి జగదీశ్

**కొడంగల్ రూరల్, జనవరి 9 ప్రభాతవార్తః**
కొడంగల్ పట్టణంలోని శ్రీ గాయత్రీ పాఠశాలలో స్వామివివేకానంద జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, దేశభక్తి గీతాలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. స్వామివివేకానంద జయంతి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ ఉషారాణి, ఎస్సై భరత్‌రెడ్డి, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ జాగిరి జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ జాగిరి జగదీశ్ మాట్లాడుతూ స్వామివివేకానంద జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాము, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**యాచారం జనవరి9,ప్రభాతవార్త :**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ వారు 2024-25 విద్యా సంవత్సరానికి రాష్టంలో గల 39 ప్రతిభ కళాశాలల్లో (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలు) బాలురు,బాలికలకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం ఎంపిసి,బైపిసి,సిఇసి,ఎంఈసి గ్రూపులలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కూకుట్ల యాదయ్య తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని దరఖాస్తు చేసే అభ్యర్థి 31 ఆగస్టు 2024 నాటికి 17 సంవత్సరాల వయస్సు మించి ఉండరాదని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వయస్సులో రెండు సంవత్సరాల మినహాయింపు ఉంటుందని తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష దరఖాస్తు రుసుం 200 రూపాయలు ఉంటుందని దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 15 జనవరి ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష రెండు విడుతలలో నిర్వహించడం జరగుతుందని ఫిబ్రవరి 4న రెండవ విడత ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రతిభా కళాశాలల్లోని ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ప్రవేశ పొందిన విద్యార్థులకు ఐఐటి,నీటి,క్లాట్ తదితర పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తామని తెలియజేశారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ




గున్‌గల్ మోడల్ స్కూల్‌లో నోటు పుస్తకాలు అందజేస్తున్న నిత్య నిరంజన్ రెడ్డి,ఉపాధ్యాయులు,తదితరులు కాంగ్రెస్ కమిటీ సభ్యులు,

**యాచారం జనవరి9,ప్రభాతవార్త :**
విద్యార్థులు ఉన్నత చదువులు చదవి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గున్‌గల్ మోడల్ స్కూల్‌లో ఎంఎన్‌ఆర్ యువసేన ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన స్టడీ మెటీరియల్ కార్యక్రమాన్ని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించి విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.విద్యార్థులకు నిరంజన్ రెడ్డి ప్రతి సంవత్సరం స్టడీ మెటిరియల్‌ను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా మళ్లీ కేటాయించాలి
### -టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిఎచ్ వెంకట్‌రత్నం



బంట్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ సభ్యత్వం అందజేస్తున్న టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సీఎచ్ వెంకట్‌రత్నం

**బంట్వారం,జనవరి 09, ప్రభాతవార్త;**
కొత్తగా ఏర్పాడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని యోచిస్తున్న సందర్భంగా జిల్లాలను శాస్త్రీయతను పాటించాలని అదేవిధంగా స్థానికతను కోల్పయిన ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా తిరిగి కేటాయించాలని వికారాబాద్ టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షులు సిఎచ్ వెంకట్‌రత్నం అన్నారు.మంగళవారం నాడు బంట్వారం మండల పరిధిలోని సల్బత్తాపూర్, మద్వాపూర్, నాగ్వారం, రోంపల్లి, తోర్మామిడి మోడల్‌స్కూల్ కేజీబీవీ పాఠశాలలలో సంఘ సభ్యత్వం పాఠశాలల్లో నిర్వహించిన సందర్బంగా అయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఆశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన జిల్లాల వల్ల అనేక మంది ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయి కుటుంబాలకు దూరమై అనే ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. వారి స్థానికతను ఆధారంగా వారిని సోంత ప్రాంతాలకు బదిలీ చేసేలా అందుకు స్థానికతను ప్రామణికంగా తీసుకోని తిరిగి అలకేషన్ చేయాలని అయన ప్రభుత్వాని కోరారు. ఈకార్యక్రమంలో బంట్వారం మండల టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షులు సి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవి, జహంగీర్, సతీష్, తదితరులు పాల్గోన్నారు.